Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 72 హైదరాబాద్ 04 బుధవారం, డిసెంబర్ 2024 పేజీలు: 8 రూ.3/-




## హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో

# నడిపిస్తా



హైద్రరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

హైదరాబాద్,డిసెంబర్3 (తెలంగాణ వీణ):

హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు.

**ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు ●నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? ● కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి ●మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం ●నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి ●ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు ●హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి ●కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి ●పదేళ్ల తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ●అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే ●రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి**

## ‘ఫంగల్’ తుఫాను తమిళనాడులో

# భారీ విధ్వంసం

- రాష్ట్రంలో సంభవించిన విపత్తు, భారీ నష్టం
- పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని ఆరా
- రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ



2లో

## రియల్ రంగంలో హైదరాబాద్‌దే

# అగ్రస్థానం

- భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం
- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



2లో

## 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



2లో

## భారతీయులను లొంగదీసుకునేందుకు

# ఆనాటి చట్టాలు

నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి

చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ

చండీఘడ్,డిసెంబర్3(తెలంగాణ వీణ):

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.



2లో

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్3(తెలంగాణ వీణ):

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

## నేను ఆరోగ్యంగానే ఉన్నా : ఏక్‌నాథ్ షిండే

ముంబై, డిసెంబర్ 3 (తెలంగాణ వీణ):

తాను ఆరోగ్యంగానే ఉన్నానని, కేవలం వైద్య పరీక్షల కోసమే ఇవాళ ఆస్పత్రికి వెళ్లానని మహారాష్ట్ర కేర్ టేకర్ సీఎం ఏక్‌నాథ్ షిండే వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులవుతున్నా కొత్త సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతున్న వేళ ఆయన ఆస్పత్రిలో చేరడం పలు అనుమానాలకు తావిచ్చింది. సీఎం పదవిని బీజేపీకి వదులుకోవడం ఇష్టం లేకనే షిండే డ్రామాలు ఆడుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఆయన ఆస్పత్రి నుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ ప్రకటన చేశారు. కేవలం వైద్య పరీక్షల కోసమే ఆస్పత్రిలో చేరానని చెప్పారు. కాగా మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్షన్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బీజేపీకే ఈసారి సీఎం పదవి దక్కుతుందని, సీఎంగా ఫడ్నవీస్ పేరును బీజేపీ ఖాయం చేసిందని వార్తలు వినిపిస్తున్నా.. ఈ వార్తలపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, సీఎం పదవిపై బీజేపీ హైకమాండ్ తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని ఇటీవల ఏక్‌నాథ్ షిండే ప్రకటించడంతో ఫడ్నవీస్‌కు సీఎం పదవి పక్కా అనేది తేలిపోయింది. దీనిపై బుధవారం అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. బుధవారం మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై సీఎంను ఎన్నుకోనుంది. ఈ సమావేశానికి గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ బీజేపీ కేంద్ర పరిశీలకులుగా హాజరుకానున్నారు.

# ఏక్‌నాథ్ సిండేకు డిప్యూటీ సీఎంకు పదవి

## 5న ప్రమాణస్వీకారం

**ముంబై, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే .. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.



# హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్దమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్దికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

**మొదటి పేజీ తరువాయి**

# భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**హైదరాబాద్,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## 'ఫంగల్' తుఫాను తమిళనాడులో

# భారీ విధ్వంసం

**విల్లుపురం, డిసెంబర్3(తెలంగాణ వీణ):**

'ఫంగల్' తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ, ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. 2,000 కోట్ల మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు.దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుపాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి. దీంతో పాటు అంతర్భాగంలోని ధర్మపురి, రాణిపేట, కృష్ణగిరి, వేలూరు, తిరుపత్తూరు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా దాదాపు 69 లక్షల కుటుంబాలు, 1.5 కోట్ల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సిఎం స్టాలిన్ ప్రకారం, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచి జిల్లాల్లో ఒక్క రోజులో మొత్తం సీజన్ సగటు (50 సెం.మీ కంటే ఎక్కువ) కు సమానమైన వర్షపాతం నమోదైంది. దీని కారణంగా ఇక్కడ వరదలు వంటి పరిస్థితి ఏర్పడింది. మౌలిక సదుపాయాలు, పంటలకు భారీ నష్టం జరిగింది. ఈ జిల్లాల్లో సహాయ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ మంత్రులు, అధికారులను నియమించగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలను మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు తాత్కాలిక పునరుద్ధరణ ప్రయత్నాలకు దాదాపు రూ.2,475 కోట్లు అవసరమని తేలిందని సీఎం చెప్పారు.

**మొదటి పేజీ తరువాయి**

## రియల్ రంగంలో హైదరాబాద్‌దే

# అగ్రస్థానం

**హైదరాబాద్,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటినీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు.అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వేర్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వేర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# కొత్తగా మూడు చట్టాలను జాతికి అంకితం చేసి ప్రధాని మోదీ

**చండీఘడ్,డిసెంబర్ 3 (తెలంగాణ వీణ):**

నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. డిజిటల్ ఆధారాలు, టెక్నాలజీ ఏకీకరణతో.. ఉగ్రవాదంపై పోరాడేందుకు సులువు అవుతుందని, ఉగ్రవాదులు.. ఉగ్ర సంస్థలు తప్పించుకోలేని రీతిలో కొత్త చట్టాలు పకడ్బందీగా ఉన్నట్లు ప్రధాని తెలిపారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఓయూ లో శ్రీకాంతచారి వర్ధంతి

**తెలంగాణ వీణ/ఓయూ:**

విద్యార్థి నాయకులు ఆధ్వర్యంలో ఓయూ లో శ్రీకాంతచారి వర్ధంతి కార్యక్రమం.ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదుల మీద వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గడిచిన 10 ఏళ్లలో త్యాగాలను విస్మరించి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన సాగించడం జరిగింది, ఈ కాంగ్రెస్ ప్రజాపాలనలో అయిన అమరవీరులకు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదయ్య, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ,ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, నగేష్ చారి, యం ఎస్ ఎఫ్ సీనియర్ నాయకుడు అజయ్ సామ్రాట్, వంశీ, కూరపాటి ఆంజనేయులు, సతీష్ స్వేరో తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్.





**తెలంగాణ వీణ, కాప్రా :**

స్పెషల్ ఫ్రెండ్స్" స్పెషల్ స్కూల్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్లో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక మరియు విశిష్టమైన స్థానం అని, మనిషి అనుకోవాలి గాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మనస్థైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని ఆ యొక్క ఆత్మవిశ్వాసం సాధారణ మనుషులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు ప్రత్యేక స్థానాన్ని ఇస్తూ గతంలో 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు చేసి వారి యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగుపరుచుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఇంద్రయ్య, రవీందర్ రావు, నవీన్ గౌడ్, మహిపాల్ రెడ్డి మరియు స్పెషల్ ఫ్రెండ్స్ డైరెక్టర్ కే.స్వాతి, తదితరులు పాల్గొన్నారు.



## వన్డే మ్యాచ్ లో ఆరు వికెట్లు తీసిన దండిగి ఆర్యన్

**తెలంగాణ వీణ/నాచారం:**

ఎస్కేఎన్ క్రికెట్ గ్రౌండ్ లో శుక్రవారం సత్యం కోల్ట్స్ మరియు విజయానంద్ టీమ్ ల మధ్య జరిగిన హెచ్ సి ఏ వన్డే మ్యాచ్లో చెంగిచెర్ల లోని హిమగిరి కాలనీకి చెందిన ఆర్యన్ అద్భుతమైన బౌలింగ్ చేసి ఆరు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆర్యన్ 9 ఓవర్లు బౌలింగ్ చేసి 47 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు తీశాడు. ఆర్యన్ మేడిపల్లిలోని సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు తన అద్భుత బౌలింగ్ ప్రదర్శించినందుకు గాను జట్టు కోచ్ , ఆర్యన్ తల్లిదండ్రులు చెంగిచెర్ల వాసులు ఆనందం వ్యక్తం చేశారు.



## మందకృష్ణ మాదిగను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని.. ఎంఎస్ఎఫ్

### తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ..





**తెలంగాణ వీణ/ఓయూ:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మంగళవారం ఎమ్మెస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికిఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హాజరై మాట్లాడారు. 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. వర్గీకరణను వ్యతిరేకించే స్వార్ధపరులైన కొందరు మాల మనువాదులు మందకృష్ణ మాదిగ పట్ల వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు. మందకృష్ణ మాదిగను వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## మంద కృష్ణ మాలల మీద విషం చిమ్మడం మానుకో..

### భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ..





**తెలంగాణ వీణ/ఓయూ:**

డిసెంబర్ 1న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో లక్షలాది మంది మాలలతో జరిగిన మాలల సింహగర్జన సభ విజయవంతం కావడాన్ని తట్టుకోలేక మందకృష్ణ విషం చిమ్మడాన్ని ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భీమ్ మిషన్ ఆఫ్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మాందాల భాస్కర్, అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంచాల లింగస్వామి మాట్లాడుతూ "మందకృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చగొట్టే విధంగా ఉంది. గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమాన్ని నడిపిస్తున్న అని చెప్పుకుంటున్న నీ సంఘ స్థాపకులు ఎవరూ నీ వెంట లేరు అంటే, నీ నిజాయితి ఎంటో తెలుస్తుంది. 30 సంవత్సరాలుగా ఉద్యమం పేరుతో టిడిపి, కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలతో, దళిత వ్యతిరేక నాయకులతో అంటకాగి సాటి మాలల మీద విషం చిమ్మి దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నవు. అదానితో అంటకాగుతున్న నరేంద్ర మోడీతో ఉన్నావు కదా పార్లమెంట్లో ఫుల్ మెజార్టీ ఉండి, దాదాపు ఇరవై రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగ బద్దంగా వర్గీకరణ చెయ్యొచ్చు కదా. రాజ్యాంగ బద్దంగా చేస్తే మాలలు వ్యతిరేకించరు. అలా చేయించకుండా, నిత్యం మాలల మీద విషం కక్కడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలో భాగమే. నీ స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగ జాతికి చేస్తున్న ద్రోహం క్షమించరానిది. 58 దళిత కులాలు నీ వెంట ఉన్నాయి అని చెప్పుకుంటున్న నువు గత ఎన్నికల్లో మాదిగ ఉపకులమైన బైండ్లకు చెందిన కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు టికెట్ ఇస్తే ఆమె మాదిగ కాదని బహిరంగంగా వ్యతిరేకంగా పని చేసావు. ఇది నీ ద్వంద్వ నీతి. మాల జాతి మీద, మాల రాజకీయ నాయకుల మీద, ప్రత్యేకించి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు." అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ నాయకులు వీరస్వామి, మాదాసు రాహుల్, పండుగ భానుతేజ, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



# మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధిని అడ్డుకుంటుంది కాంగ్రెస్ నేతలే

మల్కాజ్గిరి లో కాంగ్రెస్ పార్టీ ఉనికి కాపాడుకోవడానికి విమర్శలులి

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్

మల్కాజ్గిరి అభివృద్ధికి శిఖండి పాత్ర వహిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

శిఖండి రాజకీయాలను మల్కాజిగిరి ప్రజలు గమనిస్తున్నారు

కాంగ్రెస్ పై నిప్పులు జరిగిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి.**




మల్కాజ్గిరి అభివృద్ధిని అడ్డుకుంటుంది కాంగ్రెస్ నేతలే అని బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ,మీనా ఉపేందర్ రెడ్డిలు అన్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మీద ఘాటుగా విమర్శలు చేశారు. దానికి ఖండనగా మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు కాంగ్రెస్ నాయకులను ఘాటుగా విమర్శించారు .ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అనవసరంగా ఎమ్మెల్యే ని విమర్శిస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు .మల్కాజిగిరి లో రాజకీయాలు విపరీత ధోరణి లో నడుస్తున్నాయని దయచేసి అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజలు వేసిన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి సరైన గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రజల కోసం పనిచేస్తుంటే ఆయనపై బురద జల్లుతున్నారని ఇది మంచి సంప్రదాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు..కాంగ్రెస్ నాయకుల మాటలు విని అధికారులు గెలిచిన ఎమ్మెల్యే కి సహకారం అందించడంలేదని ఇది మంచి పద్ధతి కాదని అధికారులను హెచ్చరించారు. మల్కాజ్గిరి లో శిఖండి రాజకీయాలు నడుస్తున్నాయని అవి ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు నాయకులు పార్టీలకతీతంగా ప్రజల కోసం పోటీ పడి పనిచేయాలి కానీ అభివృద్ధిని అడ్డుకోకూడదని తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు ప్రజల కోసం పనిచేయకూడదా ప్రశ్నించారు..ఎవరు అడ్డుకున్నా, తమకు అధికారులు సహకరించకున్నా తాము మాత్రం ప్రజల కోసం పని చేస్తామని ప్రజలకు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉంటే అందులో 118 నియోజకవర్గాలలో సుమారు 10 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు కానీ కేవలం మల్కాజ్గిరి కి నిధులు కాంగ్రెస్ నేతలు ఆపుతున్నారని చెప్పారు మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ మల్కాజ్గిరిలో దశాబ్ద కాలంగా నెరవేరని అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు దీర్ఘకాలికంగా ఉన్న వాజ్పేయి నగర ఆర్ యు బి, బొల్లారంలో ఆర్ యు బి, గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణ పనులకు విధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు దమ్మంటే మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేయాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బద్దం పరశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, రావుల అంజయ్య ,డోలి రమేష్, ఢిల్లీ పరమేష్ ,అమిన్ ఉద్దీన్, మండలి చిన్న యాదవ్, భాగ్యానందరావు, ఉపేందర్ రెడ్డి, వంశీ ముదిరాజ్ ,ఉస్మాన్, బైరు అనిల్, నర్సింగరావు , వంశీ ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

ప్రత్యేక యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసారు.ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 161. బొమ్మలరామారం 20.తుర్కపల్లి 22.రాజపేట 14.యాదగిరిగుట్ట 28.ఆలేరు 13.మోట కొండూరు 8గుండాల 17.ఆత్మకూరు 19 ఇతర ప్రాంతాలు...20మొత్తం 161..చెక్కులను పంపిణీ చేశారు..





## విశ్వకర్మ లు ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలి

### బ్రహ్మశ్రీ మోహనా చార్యులు

**తెలంగాణవీణ - కూకట్ పల్లి..**

అన్ని రంగాల్లోనూ అసమానతలుఎదుర్కుంటున్న విశ్వకర్మలు జాతీయ స్థాయిలో, ఐక్యమత్యంగా పోరాడి మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని అన్నారు, వేద పండితులు బ్రహ్మర్షి మోహనా చార్యులు అన్నారు, కూకట్ పల్లి విశ్వకర్మ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో,కవి గాయకుడు దరువు అంజన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనా చార్యులు మాట్లాడుతూ, విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదు,విశ్వానికి మూలం విశ్వకర్మ అని తెలుపుతూ, విశ్వకర్మ నాటి ద్వారకా నిర్మాణం నుండి ప్రతి నిర్మాణంలో ను విశ్వకర్మ నే మూలకర్త అని, అలాంటి విశ్వకర్మలకు, సామాజికంగా, రాజకీయంగా ప్రతి అంశంలోనూ అన్యాయం జరుగుతూ వస్తుందని,శతాబ్దాల కింద పైస ఖర్చు పెడితే ఎకరాల స్థలం లభించే ఆరోజుల్లో,విశ్వకర్మ పేరు నిలుపుకోవడానికి వేల రూపాయలు ఖర్చు చేసి కోర్టులో కేసు లు కొట్లాడాల్సిన పరిస్థితి మనకు ఎదురైందని, అన్ని రంగాల్లోనూ అసమానతలు ఎదుర్కుంటున్న మనం జాతీయ స్థాయిలో ఏకమై మనకు దక్కాల్సిన మన హక్కులను సాధించుకోవాలని,అందుకు మనమంతా ఏకమవ్వాలని అందుకు నేను ముందుంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో,ఆలయ చైర్మన్ హనుమంత చారి,అధ్యక్షులు శ్రీరాముల శ్రీనివాస చారి,ప్రధాన కార్యదర్శి మనోహర్ చారి,తిరుపతి చారి,భిక్షపతి చారి,శ్రీశైలం చారి, విశ్వకర్మ విజ్ఞాన సమితి అధ్యక్షుడు వెంకటాచారి, ప్రముఖ చారి, కనకా చారి, శివాజీ, వెంకటరమణ, గోవిందా చారి,రమణా చారి,భగవంతా చారి, నర్సయ్య చారి తదితరులు పాల్గొన్నారు.



## ట్రై సైకిల్స్ పంపిణీ.

**తెలంగాణ వీణ మల్కాజిగిరి..**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా మంగళవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యక్రమం వారు పద్మావతి ఫంక్షన్ హాల్లో వికలాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి విచ్చేసిన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం వికలాంగులకు ట్రైసైకిల్స్ క్రాచెస్ పంపిణి చేసారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ డి. రాజు ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున్ పాల్గొన్నారు



## ఆర్బన్ దినోత్సవ సందర్భంగా ఘనంగా ర్యాలీ ...

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు అర్బన్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అబ్జర్వర్ ఆయిల్ ఫీడ్ చైర్మన్ జాంగా రాఘవరెడ్డి ,అడిషనల్ కలెక్టర్ గంగాధర్,ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.అనంతరం తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.







## ఆరు గ్యారెంటీ ల అమలు కాదు గాని ప్రభుత్వ ఏడాది సంబరాలా

### తెలంగాణ ఉద్యమ కారుడు ..సిల్వర్ మనీష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

ఇచ్చిన హామీలు, గ్యారెంటీలకు విలువలేదు కానీ ఏడాది సంబరాలకు మాత్రం సమయం ఉందితెలంగాణ ఉద్యమకారుడు శేర్లింగంపల్లి ఆల్విన్ కాలని డివిజన సిల్వర్ మనీష్ కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు, ఇచ్చిన 6 గ్యారంటీలు, దళిత బంధు 12 లక్షలు, మహిళలకు నెలకు రెండు వేల ఐదు వందలు, వృద్ధాప్య మరియు ఒంటరి మహిళ పెన్షన్ నాలుగు వేలు, ఫ్రీ కరెంటు, కల్యాణలక్ష్మి తులం బంగారం అంటూ, 420 హామీలు ఇచ్చి అవి నెరవేర్చకపోగా, నేడు సంవత్సర సంబరాలు అంటూ వేడుకలు , ఏ రకంగా జరుపుకుంటుంది అని ప్రశ్నించాడు. తెలంగాణ ప్రజలు, ఆరు గ్యారెంటీ ల్లో, మహిళలకి ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం తప్ప, మిగిలిన ఏ గ్యారెంటీ కి నోచుకోవట్లేదు అని, కాబట్టి ముందుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి ,ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు, బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 3 (తెలంగాణ వీణ):**



మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

## కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు.

**తెలంగాణ వీణ ,మల్కాజ్గిరి..**

మానవసేవయే మాధవసేవ మైనంపల్లి హనుమంతరావు ను ఆదర్శంగా తీసుకొని ఆయన సేవా బాటలో స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు తెలిపారు. మంగళవారం కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబం ప్రదీప్, రూప దేవి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఒక నెలకు సరిపోయి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని తనకు తోచిన సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.



# కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి నీ పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించిన బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్...**

చిల్కానగర్ డివిజన్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతిని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి అని, తెలంగాణ రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించిన గొప్ప అమరుడని కొనియాడారు.అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ దొంగల పాలైనదని, రాష్ట్ర ప్రజలకు 420 హామీలతో మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలో ఎండగడతారని, మోసపూరిత హామీలతో గద్దెనిక్కిన కాంగ్రెస్ ని ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ , ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మాస శేఖర్, ఎద్దునూరు రవీందర్ గౌడ్,ఉపేందర్ , సుందర్, ఎండి షఫీ ఎండి హనీఫ్ ఎండి గౌస్ ,శ్రీశైలం, సంతోష్ లింగయ్య ,ప్రసాద్ చారి, లక్ష్మీనారాయణ ,నరసింహ, రాజయ్య, సీతారాములు, సత్యనారాయణ చారి, బ్రహ్మచారి బాలా చారి నరసయ్య, మొదలగురు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సన్మానం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**తెలంగాణ ,వీణ ,మల్కాజ్గిరి,**

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి. రాజశేఖర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదగా దివ్యాంగులకు పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు.. ఈ కార్యక్రమం పద్మావతి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. నాతో పాటు వివిధ రంగాల్లో కార్యక్రమాలు చేసిన మా వికలాంగుల సభ్యులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమీషనర్ డి. రాజు ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున వికలాంగుల రిసార్స్ పర్సన్ దాసరి. బాబు , జి ఎచ్ ఎం సి సర్కిల్ ఆర్. పి లు పాల్గొన్నారు




# పేదల అండ కాంగ్రెస్ పార్టీ జెండా

## బండి రమేష్






**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

పేద ప్రజలకు అండ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గంలో , కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా, మంగళవారం కూకట్ పల్లి వై జంక్షన్ లో, పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో, నాయకులు విజయోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ, బీజేపీ టీఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన హామీలపై, అమలు చేయని హామీలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చ కు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి, టీఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు, ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూపాయలు 8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు, రూపాయల 53 వేల కోట్లు రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు, ఎన్నికల ముందు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు, పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, వేణు, లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి హుండీ ఆదాయం 5 కోట్లు.. 5,35,41,432





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళ వారం ఉదయం నుండి సాయంత్రం నిర్వహించారు మొత్తం ఆదాయం 5,35,41,432/- ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల నలభై ఒక వైయిల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు నగదు, బంగారం రెండు వదల పదిహేను గ్రాములు, వెండి ఏడు కిలోల ఏడు వందల గ్రాములు,విదేశీ కరెన్సీ నోట్లు, డాలర్స్ హుండీలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీస్ శాఖ వారు, భజనా మండలి సభ్యులు పాల్గొన్నారని అన్నారు.

# ప్రజా పాలన కాదు.. పోలీస్ రాజ్యం : బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్

**హైదరాబాద్, డిసెంబర్ 3 (తెలంగాణ వీణ):**

సీఎం రేవంత్ ఏడాది కాలంలో ప్రజలు చూసింది ప్రజా పాలన కాదు.. పోలీసు రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ నేత దేవీప్రసాద్ అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు. 317 జీవోను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో నెరవేరుస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 317 జీవోపై వేసి కేబినెట్ సబ్ కమిటీ ఆరు నెలల తర్వాత ఇచ్చిన నివేదిక కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని అన్నారు. స్థానికత అంశాన్ని సబ్ కమిటీ పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు. ఈ నివేదికపై ఉద్యోగ సంఘాలు కూడా నిరసనలు తెలుపుతున్నాయని అన్నారు. ఖాళీలను బట్టే ఉద్యోగుల బదిలీలు ఉంటాయని సబ్ కమిటీ నివేదికలో పేర్కొనడం హాస్యాస్పదమని దేవీ ప్రసాద్ అన్నారు. 317 జీవో బాధితులు సీఎంవో చుట్టూ తిరుగుతున్నా ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. వెంటనే లోపాలను సరిదిద్ది 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన మహేందర్ రెడ్డి ఇచ్చిన ప్రకటన ఉద్యోగ నియామకాల పై బీఆర్ఎస్ చేస్తున్న వాదనను బలపరుస్తోందని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లే తప్ప రేవంత్ రెడ్డి కొత్తగా చేసిందేమి లేదని అన్నారు. ఉద్యోగుల డిమాండ్లను రేవంత్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని దేవీప్రసాద్ విమర్శించారు. కనీసం రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు వాళ్ళకు దక్కాల్సిన బెనిఫిట్స్ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. మూడు వేల కోట్లకు పైగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. డీఏలు, పీఆర్సీలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని విమర్శించారు. హెల్త్ కార్డుల ప్రస్తావనే లేదని.. చాలామంది ఉద్యోగులకు మొదటి తారీఖుకు జీతాలు రావడం లేదని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎవరు బద్నామ్ చేయడం లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలే రోడ్ల పైకి వస్తున్నారని తెలిపారు. మీరిచ్చిన హామీలను నెరవేర్చినా మేము ఆందోళన చేస్తే ప్రజలే మమ్మల్ని తప్పుబడుతారన్నారు. ప్రధాన ప్రతిపక్షం గా ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై సంబురాలు చేస్తున్నారని.. రేవంత్ రెడ్డి ఏడాది తీసుకొచ్చింది ప్రజా పాలన కాదని.. పోలీసుల రాజ్యమని విమర్శించారు. నక్సలైట్లు ఉండాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు




ఎన్‌కౌంటర్లు చేయిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఎన్ని నిర్బంధాలు పెట్టినా తాము నిద్రపోకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

# 80 శాతం పైగా జనరల్ కేటగిరీ ప్రొఫెసర్లే

**న్యూఢిల్లీ, డిసెంబర్3 (తెలంగాణ వీణ):**




ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ల అధ్యాపకులలో ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు చాలా తక్కువ శాతం ఉన్నారు. వీటిల్లో దాదాపు 80 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందిన అధ్యాపకులే బోధిస్తున్నారని ఆర్‌టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ - సమాచార హక్కు) ద్వారా వెల్లడైంది. రెండు ఐఐటిలు, మూడు ఐఐఎంల్లో అయితే జనరల్ కేటగిరీ వాటా 90శాతానికి మించిపోయింది. మరో ఆరు ఐఐటిల్లో, నాలుగు ఐఐఎంల్లో జనరల్ వాటా 80-90 శాతం మధ్య వుందని సమాచార హక్కు ద్వారా అందిన సమాచారం తెలియజేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఐఐటి, ఐఐఎంల సంస్థల నుంచి తీసుకున్న సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఐఐటి, ఐఐఎంల తోపాటు ఇతర విద్యా సంస్థల్లో అధ్యాపకుల పోస్టుల కోసం కేంద్రం రిజర్వేషన్లను కల్పించింది. ఓబిసిలకు 27 శాతం, ఎస్‌సిలకు 15 శాతం, ఎస్‌టిలకు 7.5 శాతం మేర రిజర్వేషన్లు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల వారికి కేంద్రం అవకాశాలు కల్పించినా ఆచరణలో అవి అమలు కావడం లేదు. ఇండోర్ ఐఐఎంలో 109 పోస్టుల్లో 106 పోస్టులు జనరల్ కేటగిరీలోని వారితోనే నడుస్తున్నాయి. ఈ ఐఐఎంలో ఎస్‌సి, ఎస్‌టిలకు చెందిన అధ్యాపకులే లేరని ఆర్‌టిఐ తెలిపింది. ఇక ఉదరుపూర్‌లో కూడా 90 శాతానికి పైగానే, ఐఐఎం లక్నోలో కూడా 95 శాతానికి పైగా జనరల్ కేటగిరీకి చెందినవారే అధ్యాపకులుగా ఉన్నారు. ఆరు ఐఐఎంలను పరిశీలించినట్లైతే ఒక్క ఎస్‌టి కేటగిరికి చెందిన అధ్యాపకులు కూడా లేరు. బెంగళూరు ఐఐఎంలో 85 శాతానికిపైగా జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. అందుకే రిజర్వేషన్లకు తగ్గట్టుగా అధ్యాపకుల్ని నియమించాలని అక్కడ నిరసనలు జరిగాయి. ఐటి ముంబయి, ఐఐటి ఖరగ్‌పూర్‌లలో 700కి పైగా అధ్యాపక పోస్టుల్లో 90 శాతం పదవుల్లో జనరల్ కేటగిరిగికి చెందిన వ్యక్తులే ఉన్నారు. మండీ, గాంధీనగర్, కాన్పూర్, గౌహతి, ఢిల్లీ ఐఐటిల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. 80-90 శాతం మేర జనరల్ కేటగిరీ వారే అధ్యాపకులుగా ఇక్కడ ఉన్నారు. మొత్తంగా 13 ఐఐఎంల్లో 82.8 శాతం మంది అధ్యాపకులు జనరల్ కేటగిరీ వారు వుండగా, కేవలం 5 శాతం ఎస్‌సి, ఒక శాతం ఎస్‌టి, 9.6 శాతం మంది ఓబిసి, ఆర్థికంగా బలహీనపడిన వర్గాలు (ఇబిసి), వికలాంగుల కోటాలకు చెందినవారు అధ్యాపకులుగా ఉన్నారు. 1 ఐఐటిలో 80 శాతం జనరల్ కేటగిరీ, 6 శాతం ఎస్‌సి, 1.6 శాతం ఎస్‌టి, 11.2 శాతం ఓబిసి, ఇబిసి, వికాలాంగుల కోటాలకు చెందిన అధ్యాపకులు ఉన్నారు. మొత్తంగా ఐఐటిల్లో గానీ, ఐఐఎంల్లో గానీ ఇంచుమించుగా ఇదే గణాంకాలు ఉన్నాయి.దేశవ్యాప్తంగా ఐఐటి, ఐఐఎంలన్నింటిలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా చెప్పలేమని ఆర్‌టిఐ పేర్కొంది. పాట్నా ఐఐటి అధ్యాపకుల్లో 38 శాతం ఓబిసి, ఎస్సీలు 22 శాతం, ఎస్‌టిలు 13 శాతం, జనరల్ కేటగిరీ 12 శాతం మందే ఉన్నారు. భిలారు, ఇండోర్ ఐఐటిల్లో 50 శాతం మంది జనరల్ కేటగిరీ అధ్యాపకులు ఉన్నారు. జమ్మూలో 51 శాతం జనరల్ కేటగిరీ, 19 శాతం ఎస్‌సి, 5 శాతం ఎస్‌టి, 23 శాతం ఓబిసి, 2 శాతం ఇతర కేటగిరీలకు చెందిన వారు అధ్యాపకులుగా ఉన్నారు. ఏడు ఐఐఎంల్లో 256 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్‌టిఐ డేటా తెలిపింది. ఈ పోస్టుల్లో ఓబిసి కేటగిరీకి చెందినవి 88, 54 ఎస్‌సి, 30 ఎస్‌టి కేటగిరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక ఐఐటిల్లో 1,557 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 451 ఓబిసి, 234 ఎస్‌సి,, 129 ఎస్‌టి పోస్టులు ఉన్నాయని ఆర్‌టిఐ తెలిపింది.

# తుప్రాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
## బైక్‌ను ఢీకొట్టిన ట్యాంకర్..

**మెదక్, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

బైక్‌ను టిప్పర్ ఢీకొట్టడంతో బైకర్ తీవ్రంగా గాయపడ్డారు. దశరథ్ అనే వ్యక్తి బైక్‌పై మున్సిపల్ ఆఫీస్ వైపు వెళ్తున్నారు. అతని వెనకాలే ఓ టిప్పర్ వస్తున్నది. నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ ఎడమవైపు టర్న్ తీసుకుంటున్నది. అయితే అదేసమయంలో స్ట్రెయిట్‌గా వెళ్తున్న బైక్‌ను గమనించకుండా టిప్పర్ డ్రైవర్ ఎడమవైపు మళ్లారు. దీంతో ద్విచక్ర వాహనంపైనుంచి లారీ వెళ్లిపోయింది. ఈ క్రమంలో బైక్ ట్యాంకర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అప్పటికే గాయపడిన దశరథ్‌కు మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసి.. అతడిని దవాఖానకు తరలించారు. ఇదంతా సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. ఈ యాక్సిడెంట్ ఎప్పుడు జరిగిందో తెలియనప్పటకీ.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

# శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

**హైదరాబాద్,నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**హనుమకొండ, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# తెలంగాణ పోరాటంలో శ్రీకాంత్‌చారి సేవలు ఎనలేనివి : హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు. కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు. జోహార్ శ్రీకాంతాచారి అంటూ ట్వీట్ చేశారు. కెసిఆర్ గారి అరెస్టును, ఉద్యమ కారులపై ప్రభుత్వ అణిచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా నివాళి. 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేతలు ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులు చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతా చారి.. కేసీఆర్ అరెస్టు నిరసనగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అగ్నికి ఆహుతి అవుతూనే జై తెలంగాణ అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినాదాలు చేశారు. 80 శాతానికిపైగా కాలిపోయిన ఆయనను పోలీసులు, ఉద్యమకారులు సమీపంలోని దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోదకు తీసుకెళ్లారు. రెండు రోజుల తర్వాత ఉస్మానియా దవాఖాను తరలించారు. అక్కడి నుంచి అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 3న శ్రీకాంతా చారి అమరుడయ్యారు.



GS9 TV
తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక


**విలేకరులు కావలెను**

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకు వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా

**ఢాకా,నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

బంగ్లాదేశ్‌లో అరెస్టు అయిన చిన్మయి కృష్ణదాస్ బ్రహ్మచారి బెయిల్ పిటీషన్ వాయిదా పడింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు డిఫెన్స్ లాయర్ ఎవరు ముందుకు రాలేదు. దీంతో చిట్టగాంగ్ కోర్టు ఆయన బెయిల్ పిటీషన్‌పై విచారణను వచ్చే ఏడాది జనవరి రెండో తేదీకి వాయిదా వేసింది. కోర్టు రూమ్‌కు ఉదయం 11 గంటలకు డిఫెన్స్ లాయర్ హాజరు కాలేదని, దీంతో బెయిల్‌ను వాయిదా వేస్తున్నట్లు చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సైఫుల్ ఇస్లామ్ ఆదేశాలు ఇచ్చారు. కృష్ణదాస్ తరపున వాదించేందుకు సిద్దమైన లాయర్‌ను ఇస్లామిస్టులు చితకబాదినట్లు ఇస్కాన్ ఓ ప్రకనటలో తెలిపింది. ఆ లాయర్ ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నట్లు పేర్కొన్నది. బెయిల్ విచారణకు హాజరు అవుతారన్న నేపథ్యంలో సుమారు 70 మంది హిందూ లాయర్లపై కేసులు పెట్టినట్లు బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతని జాగ్రన్ జోట్ తెలిపింది. కృష్ణదాస్‌ను డిఫెండ్ చేస్తున్న లాయర్లపై దాడి జరుగుతున్నట్లు ఆ సంస్థ ఆరోపించింది. డిఫెన్స్ లాయర్ ఎవరూ హాజరుకాలేదని చిట్టగాంగ్ మెట్రోపాలిటన్ పోలీసు అదనపు డిప్యూటీ కమీషనర్ మోఫిజుర్ రెహ్మాన్ మీడియాకు వెల్లడించారు. బెయిల్ విచారణ సందర్భంగా కోర్టు ఆవరణలో సెక్యూర్టీని పెంచారు. కోర్టు సమీప ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు పెట్రోలింగ్ నిర్వహించాయి.



# అయోధ్యలో జరుగుతున్న పెండింగ్ పనులు

**లక్నో, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో గల రామ మందిరం సముదాయంలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న సూర్య మందిరం, గణేష్ మందిరం, శివ మందిరం, దుర్గా మందిరం, అన్నపూర్ణ మందిర్, హనుమాన్ మందిర్‌ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించిన చిత్రాలను ఆలయ ట్రస్ట్ తాజాగా విడుదల చేసింది. కాగా, ఆలయ నిర్మాణాన్ని 2025 జూన్‌కు పూర్తి చేయాలని ముందుగా నిర్ణయించారు. కానీ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు సెప్టెంబర్ 2025 వరకు పూర్తి కానున్నట్లు కన్‌స్ట్రక్షన్ కమిటీ చైర్మెన్ నృపేంద్ర మిశ్రా ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. వర్కర్ల కొరత, బండల పని పూర్తి కాని నేపథ్యంలో.. ఆలయ శిఖర నిర్మాణంలో ఆలస్యం అవుతున్నట్లు చెప్పారు. సుమారు 200 మంది కార్మికులు షార్టేజ్ ఉన్నట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 22న రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ జరిగిన ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలని ట్రస్ట్ నిర్ణయించింది. అయితే, పౌష్ శుక్ల ద్వాదశి కారణంగా జనవరి 22న కాకుండా 11న ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.



తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుగా..
# జనరల్
04 బుధవారం, డిసెంబర్ 2024



# భారత్,చైనాల మధ్య సంబంధాలు బలోపేతం

### సరిహద్దుల్లో కలసి నడుస్తున్న ఇరు దేశాలు

### లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

గతంలో కొంత మందగించినప్పటికీ, భారత్- చైనా సంబంధాలు ఇటీవల కొంత మెరుగయ్యాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. చైనా చర్యల కారణంగా 2020లో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పటినుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా ఇరు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. వీటికి సంబంధించి భారత్‌కు స్పష్టమైన వైఖరి ఉందన్న ఆయన.. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు చైనాను కట్టడి చేశాయని చెప్పారు. అయితే, నిరంతర దౌత్య చర్చల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని లోక్‌సభలో వివరించారు. 'ఏప్రిల్-మే 2020లో తూర్పు లద్దాఖ్‌లోని అనేక ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం తీవ్ర ఘర్షణకు దారితీసింది. గల్వాన్ లోయలో ఘర్షణల అనంతరం సరిహద్దు గస్తీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లాజిస్టికల్ సవాళ్లు, కొవిడ్ పరిస్థితులు ఉన్నప్పటికీ.. మన బలగాలు వేగంగా, సమర్థవంతంగా స్పందించి చైనాను కట్టడి చేశాయి. ఇలా తమ సామర్థ్యాలతో ఓ వైపు దీటుగా ప్రతిస్పందిస్తూనే, ఉద్రిక్తతలు తగ్గించడం కోసం పొరుగు దేశంతో దౌత్యపరమైన చర్చలకు ప్రయత్నాలు చేశాం' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.



# సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ లేదు

### లోక్‌సభలో మంత్రి పంకజ్ చౌదరి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను రాయితీ కల్పించే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలో సవరణలు కోరుతూ అనేక ప్రతిపాదనలు, బడ్జెట్ కసరత్తులో భాగంగా ప్రతి సంవత్సరం స్వీకరిస్తారు. అయితే ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో సీనియర్ సిటిజన్లకు సంబంధించిన మినాహాయింపుల వంటి ప్రతిపాదనలేవి పరిశీలనలో లేవని ఇటీవల పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధుల సంక్షేమ సంఘాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి సీనియర్ సిటిజన్ల కోసం ఆదాయపు పన్ను సవరణను కోరుతున్నాయా?, అలాగే సీనియర్ సిటిజన్లకు వార్షిక ఆదాయం రూ.7.5 లక్షల వరకు పన్ను రాయితీ కల్పించాలని, రూ.10 లక్షల వార్షిక ఆదాయం వరకు 5 శాతం ఆదాయపు పన్ను విధించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందా?, సీనియర్ సిటిజన్ల జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పెట్టుబడిపై పన్ను మినహాయింపు ఈ ఆర్థిక సంవత్సరం నుండి రూ. 1.5 లక్షల నుండి రూ. 3 లక్షలకు సవరించబడుతుందా? అని సభ్యులు అడిగిని ప్రశ్నలేవి ప్రతిపాదనల్లో లేవని స్పష్టం చేశారు. రేంద్ర మోడీ 3.0 ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ కోసం దేశం ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు విషయంలో స్పష్టత వచ్చిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. సాధారణంగా ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. జూలైలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం జూలైలో ఆవిష్కరించిన కేంద్ర బడ్జెట్‌లో అనేక పన్ను మార్పులను ప్రకటించింది. కొత్త పన్ను విధానంలో జీతం పొందే ఉద్యోగులకు ఆర్థిక సంవత్సరంలో రూ. 17,500 వరకు పొదుపు ఉండేలా బడ్జెట్‌లో పన్ను రేటు నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు. ఉద్యోగులకు లభించే స్టాండర్డ్ డిడక్షన్‌ను 50 శాతం పెంచి రూ. 75,000కి పెంచారు. పెన్షనర్లకు కుటుంబ పెన్షన్‌పై తగ్గింపును రూ. 15,000 నుండి రూ. 25,000కి పెంచారు. సుమారు నాలుగు కోట్ల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు గత బడ్జెట్ చర్యలు తీసుకున్నారు. అలాంటి చర్యలేవి ఈ బడ్జెట్‌లో ఉండే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బీజేపీ నిర్ణయం మార్చుకోదు

### ఏక్‌నాథ్ షిండే ముందు మూడు దారులున్నాయి-ఆర్పీఐ అధినేత, కేంద్రమంత్రి- రాందాస్ అథవాలే

**బాంబే,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముందు మూడు దారులు ఉన్నాయని ఆర్పీఐ అధినేత, కేంద్రమంత్రి రాందాస్ అథవాలే అన్నారు. ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం లేదా మహాయుతి కూటమి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం లేదా కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడం... ఈ మూడింటిలో ఏదో ఒకటి ఆయన ఎంచుకోవాలన్నారు. ఈసారి బీజేపీయే ముఖ్యమంత్రి పదవిని తీసుకుంటుందని అథవాలే స్పష్టం చేశారు. ఆపద్ధర్మ సీఎంగా ఉన్న షిండేకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే అవకాశముందన్నారు.క్రితంసారి శివసేన పార్టీ రెండుగా చీలిపోయినప్పుడు బీజేపీకి ఎక్కువ బలం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పీఠాన్ని ఏక్?నాథ్ షిండేకు ఇచ్చారని గుర్తు చేశారు. బీజేపీ అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా కొనసాగారన్నారు. కానీ ఈసారి కూడా సీఎం పదవిని శివసేనకు ఇచ్చేందుకు బీజేపీ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. బీజేపీ గతంలో కంటే ఈసారి ఎక్కువ స్థానాలను గెలుచుకుందన్నారు.మరోసారి ముఖ్యమంత్రి పదవిని ఇచ్చేందుకు మహాయుతి కూటమిలోని బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఏక్‌నాథ్ షిండే కలత చెందిన మాట వాస్తవమే అన్నారు. అయినప్పటికీ బీజేపీ తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితి లేదన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమికి 230 సీట్లు రాగా... అందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 సీట్లు దక్కించుకున్నాయి.

# పుష్ప-2 టిక్కెట్ ధరల పెంపు

### ధరల పెంపుపై నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

టాలీవుడ్ సినీ నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా టికెట్ ధరలు పెంపుపై హైకోర్టులో విచారణ జరిగింది. బెనిఫిట్ షో లకు భారీగా టికెట్ ధరలు పెంచారని, సామాన్యులు మూవీ చూసే పరిస్థితి లేదని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పూర్తి వివరాలు రెండు వారాల్లో సమర్పించాలని మైత్రి మూవీస్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్కూల్ డేస్ లో రిలీజ్ రోజే సినిమా చూసిన సందర్భాలు ఉన్నాయన్న న్యాయమూర్తి.. ఇప్పట్లో కుటుంబం మొత్తం సినిమా వీక్షించాలంటే 8 వేలు రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పుష్ప 2 బెనిఫిట్ షో ద్వారా వచ్చే నగదు ఎక్కడికి మల్లిస్తున్నారని పిటిషనర్ ప్రశ్నించారు. అయితే, పూర్తి నివేదిక పరిశీలించి ఆదేశాలు ఇస్తామని హైకోర్టు తెలిపింది. జీవోలను సైతం పరిశీలిస్తామని పేర్కొంది. రాత్రి 10 గంటలకు షో వేస్తే మధ్యరాత్రి 1 అవుతుందని పిల్లలకు నిద్ర అవసరమని హైకోర్టు అభిప్రాయపడింది.కాగా, పుష్ప-2 సినిమా టిక్కెట్ రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించిన సంగతి తెలిసిందే. ప్రీమియర్ షో టిక్కెట్ ధరపై రూ. 800 వరకు పెంచింది. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ వరకు రూ. 200, ఆ తర్వాత కూడా టికెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం ఇచ్చింది. అయితే, ఈ సినిమా టిక్కెట్ రేట్లను భారీగా పెంచడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోడిగా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాకు సుకుమార్ దర్శకుడుగా ఉన్నారు. డిసెంబర్ 5 న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

# హైడ్రాకు భారీగా నిధులు కేటాయింపు

### రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం, హైడ్రా కార్యాలయ నిర్వహణకు, వాహనాల కొనుగోలుకు రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్ఎంసీ (ఉఊఓఅ) పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. ల్గ÷ద్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝుళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు. చిన్నారులు ఆడుకునేందుకు ఆటపరికరాలను తిరిగి ఏర్పాటు చేశారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ మాట్లాడుతూ, ఇతర పార్కు స్థలాల ఆక్రమణలపై కూడా ఫిర్యాదులు అందాయని, వాటిపై త్వరలోనే చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ఈ చర్యలతో బడంగ్‌పేటలో భూకబ్జా దారులకు గట్టి హెచ్చరిక వెళ్లిందని విశ్లేషకులు అంటున్నారు.

# పంచాయతీరాజ్ చట్టసవరణపై ప్రభుత్వం కసరత్తు

### రిజర్వేషన్ల కాలపరిమితిలో మార్పుకు సన్నద్ధం

### కలెక్టర్, ఉప సర్పంచ్ అధికారాలకు కోతవిధించే అవకాశం

### త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా

**హైదరాబాద్,డిసెంబర్3(తెలంగాణ వీణ):**

తెలంగాణలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు నగరా మోగనుంది. అయితే అది బీసీ కులగణన తర్వాతే. అందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో 12,992 పంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్ కాల పరిమితి ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ పాలనలో పంచాయతీలు నడుస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంచుతామని కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల హామీ ఇవ్వడంతో అందుకు తగ్గట్టుగా ఇప్పుడు బీసీ కుల గణన జరుగుతోంది. ఈ సర్వే తర్వాత బీసీ జనాభా దామాష పద్ధతిన పంచాయతీలు బీసీలకు రిజర్వే చేయనున్నారు. అయితే ఇందు కోసం పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులు చేయాల్సి ఉంది. అందుకు తగ్గట్టుగా వచ్చే శాసనసభ సమావేశాల్లో పంచాయతీ రాజ్ బిల్లులో సవరణలు చేయనున్నారు. కేవలం బీసీ రిజర్వేషన్ల కోసమే కాకుండా మరి కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని పంచాయతీ రాజ శాఖ అధికారులు చెబుతున్నారు. బీఆర్ఎస్ సర్కార్ హాయంలో అంటే 2018లో పంచాయతీ రాజ్ బిల్లు తీసుకువచ్చింది. అందులో పదేళ్ల కోమారు అంటే రెండు టర్మ్‌ల తర్వాతే రిజర్వేషన్ల మార్పుపై నిర్ణయం తీసుకునేలా చట్టంలో పేర్కొంది. అంతకు మునుపు ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్లు మార్పు ఉండేది. కాని కేసీఆర్ హాయంలో దాన్ని పదేళ్లకు చేసింది. ప్రతీ ఐదేళ్లకు రిజర్వేషన్ల మార్పు వల్ల ఎన్నికలు ఆలస్యం అవుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతుందని అప్పటి ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ సర్కార్ దీన్ని ఐదేళ్లకు కుదించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు బిల్లులో మార్పులు తెచ్చేందుకు పంచాయతీ రాజ్ శాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌లను సస్పెండ్ చేసే అధికారం కలెక్టర్లకు ఉంది. అయితే సర్పంచ్‌లు ప్రజల చేత ఎన్నుకోబడిన వారు. వారిని తొలగించే అధికారం కలెక్టర్లకు కట్టబెట్టడంపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సర్పంచ్‌లు దీన్ని వ్యతిరేకించారు. ప్రజా ప్రతినిధులు ఈ అధికారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు రేవంత్ సర్కార్ సానుకూలంగా స్పందించింది. వచ్చే బిల్లులో ఈ మేరకు కలెక్టర్ అధికారాలకు కోత పడనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు చెక్ పవర్ కట్టబెట్టింది. దీంతో పంచాయతీలో సర్పంచ్ ఏ పని చేయాలన్నా ఉప సర్పంచి సంతకం పెడితేనే నిధులు విడుదల అయ్యే పరిస్థితి. దీంతో చాలా పంచాయతీల్లో సర్పంచ్ ఓ పార్టీ వ్యక్తి అయితే, ఉప సర్పంచ్ మరో పార్టీ వ్యక్తి ఎన్నికవడం జరిగింది. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఆ పంచాయతీ అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే అప్పటి ప్రభుత్వం ఉపసర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా సర్పంచ్ అవినీతికి పాల్పడకుండా ఉంటారన్న ఉద్దేశాన్ని వెలిబుచ్చింది. అయితే దీనిపై సర్పంచ్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. సర్పంచ్‌తో సమానంగా ఉప సర్పంచ్‌కు చెక్ పవర్ ఇస్తే తమ పదవికి విలువ ఏంటని పార్టీ వేదికలపైన ప్రశ్నించిన సందర్భాలున్నాయి. వచ్చే బిల్లులో ఉప సర్పంచ్లకు చెక్ పవర్ రద్దు చేసే దిశగా పంచాయతీ రాజ్ బిల్లులో మార్పులున్నాయి. ఉప సర్పంచ్‌కు బదులు పంచాయతీ కార్యదర్శికి ఆ అధికారం ఇచ్చే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలి. ఇద్దరు కన్నా ఎక్కువ మంది పిల్లలు ఉంటే వారు పోటీకి అనర్హులు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో కార్పోరేటర్లకు, మున్సిపల్ ఛైర్మన్లకు ఇలాంటి నిబంధన లేదు. అదే రీతిలో కార్పోరేషన్లలో కార్పోరేటర్లకు, మేయర్ ఎన్నికకు ఈ నిబంధన లేదు. కేవలం పంచాయతీ రాజ్ చట్టంలోనే పేర్కొనడంపై విమర్శలు వచ్చాయి. దీన్ని మార్చాలన్న డిమాండ్ ఉంది. ఈ దఫా అసెంబ్లీసమావేశాల్లో ఈ దిశగా మార్పు ఉండే అవకాశం ఉంది. సర్పంచ్‌లకు ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయరాదన్న నిబంధన తొలగించి పోటీకి వెసులుబాటు కల్పించవచ్చు.ప్రతీ మండలంలో జనాభాను బట్టి ఎంపీటీసీ స్థానాలు ఉంటాయి. ప్రతీ ఐదు వేలమందికి ఓ ఎంపీటీసీ ఉండే అవకాశం ఉంది. అయితే మారిన జనాభా నిష్పత్తిని బట్టి ఎంపీటీసీల సంఖ్య పెరగలేదు. తెలంగాణలో అత్యధిక సంఖ్యలో ఉన్న మండలాలు ఉన్నాయి. ఐదు కన్నా తక్కువ మంది ఎంపీటీసీలున్న మండలాలు ఉన్నాయి. అత్యధికంగా ముత్యంపేట (22 ఎంపీటీసీలు), పెద్దపల్లి (21 ఎంపీటీసీలు) నాగర్ కర్నూల్ (20 ఎంపీటీసీలు), భద్రాచలం (20 ఎంపీటీసీలు) ఉన్నారు.

# ఢిల్లీలోని ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

### తీవ్ర ఆందోళన చెందిన స్థానికులు

**న్యూఢిల్లీ, నవంబర్ 3 (తెలంగాణ వీణ):**

దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ఫోమ్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని కరవాల్ నగర్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీ నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానికులు సమాచారం మేరకు ఘటనా ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగిందన్న సమా చారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్ల సాయంతో మంటలు ఆర్పుతున్నామని, మంటలు ఇంకా పూర్తిగా అదుపులోకి రాలేదని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా

### బియ్యం అక్రమ రవాణాలో కీలకంగా ఉన్న వైసీపీ నేతలు మనోహర్‌కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ

**అమరావతి, డిసెంబర్3(తెలంగాణ వీణ):**

ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి లేఖ రాశారు. పులివెందుల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని లేఖలో ఆయన పేర్కొన్నారు. పులివెందుల... అనంతపురం జిల్లా సరిహద్దులలో ఉండడంతో అక్రమ రవాణాకు, బియ్యం నిల్వలకు వీలుగా ఉంటుందన్న కారణంతో స్మగ్లర్లు దీన్ని తమ స్థావరంగా మార్చుకున్నారని వివరించారు. 2019 నుంచి గత ప్రభుత్వ హయాంలో స్మగ్లింగ్ కు పాల్పడినవారే, ఇప్పుడు కూడా స్మగ్లింగ్ చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి వివరించారు. వేంపల్లి, ముదిగుబ్బ ప్రాంతానికి చెందిన వైసీపీ నేతలు ఈ అక్రమ రవాణాలో కీలకంగా ఉన్నారని చెప్పారు. ముదిగుబ్బకు చెందిన వైసీపీ నేత మిత్రమనాయుడు గత ఐదేళ్లుగా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే ఈ స్మగ్లర్ల ఆదాయం నెలకు రూ.1 కోటి వరకు ఉందని తెలిపారు. పులివెందుల ప్రాంతంలోని రైస్ మిల్లులు, బియ్యం గోడౌన్లపై నిత్యం నిఘా ఉంచాలని, అక్రమ రవాణా గురించి తెలిసినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని రాంగోపాల్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు.

# వెంకట్రామిరెడ్డిపై జేసీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం

### జేసీ వ్యాఖ్యలపై తాడిపత్రి వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అమరావతి, డిసెంబర్3(తెలంగాణ వీణ):**

వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డిపై తాడిపత్రి టీడీపీ మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. జేసీ వ్యాఖ్యలపై తాడిపత్రి వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించారు. వెంకట్రామిరెడ్డిపై జేసీ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని ఆయన అన్నారు. జేసీ వర్గీయులు తాడిపత్రిలో విచ్చలవిడిగా మట్కా, పేకాట ఆడిస్తున్నారని పెద్దారెడ్డి ఆరోపించారు.

తెలంగాణ వీణ
సినిమా / క్రీడలు
04 బుధవారం, డిసెంబర్ 2024





# ఇద్దరి హత్య చేసిన నటి సోదరి

బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ సోదరి అలియాను న్యూయార్క్ పోలీసులు అరెస్టు చేశారు. గత నెల మాజీ బాయ్‌ఫ్రెండ్, అతడి స్నేహితురాలిని అలియా సజీవ దహనం చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూయార్క్‌లో ఉంటున్న అలియా ఫక్రీ కొంతకాలం పాటు ఎడ్వర్డ్ జాకోబ్  అనే యువకుడితో డేటింగ్‌లో ఉంది. పలు కారణాలతో ఏడాది క్రితం విడిపోయారు. అనంతరం జాకోబ్‌కు అనాస్టాసియా ఎటినీ అనే యువతితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ సన్నిహితంగా ఉంటున్నట్లు తెలుసుకున్న అలియా పలుమార్లు తన మాజీ బాయ్‌ఫ్రెండ్‌పై బెదిరించసాగింది. నవంబరు 2న జాకోబ్ ఆయన స్నేహితులు ఉంటున్న భవనం వద్దకు వెళ్లి ఆ ఇంటికి నిప్పంటించింది. దీన్ని గమనించిన స్థానికులు వారిని అప్రమత్తం చేశారు. అయితే అప్పటికే మంటల్లో చిక్కుకుని వారిద్దరూ ప్రాణాలు విడిచారు. ప్రత్యక్ష సాక్షుల రిపోర్ట్‌తో కేసు నమోదు చేసుకున్న పోలీసులు తాజాగా అలియా ఫక్రీని అరెస్టు చేశారు. ఈ కేసులో ఆమె దోషిగా తేలితే జీవిత ఖైదు పడే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ఆమెను రిమాండ్‌కు తరలించారు. తదుపరి విచారణను డిసెంబర్ 9వ తేదీకి వాయిదా వేశారు. సోదరి అరెస్టుపై నర్గీస్ ఫక్రీ నుంచి ఎలాంటి స్పందన లేదు.



# పుష్ప-3 కూడా ఉందా..?

పాన్ ఇండియా మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసిన తెలుగు ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది  అల్లు అర్జున్ నటించిన పుష్ప . ఈ చిత్రం సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో ఫ్రాంఛైజీగా వస్తోండగా.. ఇప్పటికే పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగించింది. తాజాగా పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.ఇదిలా ఉంటే సీక్వెల్ విడుదలకు ముందే పుష్ప 3పై ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్న విషయం తెలిసిందే. మీరు మీ హీరోను నాకోసం ఇంకో మూడేళ్లు ఇవ్వగలిగే అవకాశముందా..? అని అడగండి. ఉందంటే ఆ తర్వాత పుష్ప 3 చేస్తానంటూ ఇప్పటికే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ చేశాడు సుకుమార్. ఇదిలా ఉంటే ఎవరూ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది బన్నీ టీం. త్రీక్వెల్ పుష్ప 3 ది ర్యాంపేజ్  టైటిల్‌తో రాబోతుంది. మ్యూజిక్ సిట్టింగ్స్ స్టూడియోలో సుకుమార్ టీం బ్యాక్ డ్రాప్‌లో స్క్రీన్‌పై టైటిల్ లుక్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. సీక్వెల్ ఎండింగ్‌లో పుష్ప 3 టీజర్ కూడా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇంకేంటి మరి మూవీ లవర్స్‌లో పుష్ప రాజ్ మేనియా మరికొన్నేళ్లపాటు పదిలంగా ఉండబోతున్నట్టు తాజా అప్‌డేట్ క్లారిటీ ఇచ్చేస్తుంది.





# శివాజీగా కాంతార హీరో రిషబ్‌శెట్టి

కాంతార సినిమాతో కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాడు హీరో రిషబ్ శెట్టి  . ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో జై హనుమాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో క్రేజీ బయోపిక్‌తో అందరినీ సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. రిషబ్ శెట్టి నటిస్తోన్న బయోపిక్ శివాజీ మహారాజ్. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఖడ్గం చేత బట్టిన శివాజీ మహారాజ్‌గా వీరత్వం ఉట్టిపడే లుక్‌లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు రిషబ్ శెట్టి. లెజెండరీ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ నేపథ్యంలో హిస్టారికల్ డ్రామాగా రాబోతున్న ఈ మూవీని సందీప్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. అంతేకాదు ఈ చిత్రాన్ని 2027 జనవరి 1న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ఇది సినిమా కంటే ఎక్కువగా ఉండబోతుంది. అపారమైన అసమానతలను అధిగమించి.. మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి శాశ్వతమైన వారసత్వాన్ని సృష్టించిన యోధుడికి నివాళిగా వస్తోందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుంది.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వరుణ్‌తేజ్

కొండగట్టు అంజన్న ఆలయాన్ని మెగా హీరో వరుణ్ తేజ్ సందర్శించారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వరుణ్ తేజ్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో వరుణ్ తేజ్ ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంజన్నను దర్శించుకోవడం ఆనందంగా ఉందని వరుణ్ తేజ్ తెలిపారు. కాగా, వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన చిత్రం మట్కా  . పలాస 1978 ఫేం డైరెక్టర్ కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటించారు. తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో భారీ అంచనాల మధ్య నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజైన ఈ చిత్రం డిజాస్టర్‌గా నిలిచింది. వరుణ్ తేజ్ పర్‌ఫార్మెన్స్ పరంగా అదరగొట్టినా.. కథనం బెడిసి కొట్టడంతో బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. థియేటర్స్‌లోకి వచ్చి నెలరోజులు కూడా కాకుండానే ఓటీటీ రిలీజ్‌కు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా డిసెంబర్ 05 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.



# ప్రాజెక్ట్ జైలర్ 2..... వర్క్‌మోడ్‌లో ఇళయరాజా

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్‌తో చేయబోతున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2. ఇప్పటికే కూలీ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవా ఇక జైలర్ 2 చిత్రీకరణలో కూడా పాల్గొనబోతున్నాడు. తలైవా పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న జైలర్ 2 ప్రోమో రాబోతుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో రజినీకాంత్ ఇళయరాజాతో కలిసి దిగిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తలైవా ప్రోమో షూట్ కోసం ఈవీపీ ఫిలిం సిటీకి వెళ్తుండగా ఈ ఫొటో దిగారు. బర్త్ డేన కూలీ న్యూ లుక్ పోస్టర్ కూడా విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. జైలర్ 2 స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని నెల్సన్ దిలీప్ కుమార్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడు. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి , మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించగా.. సీక్వెల్‌లోని పాత్రలపై క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో చేస్తున్న కూలీ 2025లో గ్రాండ్‌గా విడుదల కానుంది.



# వీరమల్లులో పవన్ బిజీబిజీ

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ అభిమానులకు ఇచ్చిన మాట ప్రకారం ఓ వైపు ఏపీ డిప్యూటీ సీఎంగా విధులు నిర్వర్తిస్తూనే.. మరోవైపు సినిమాల షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో వస్తున్న పీరియాడిక్ డ్రామా హరి హర వీరమల్లు. రాజకీయపరమైన బిజీ షెడ్యూల్ మధ్య లాంగ్ టైం పెండింగ్ వర్క్ కోసం కొన్ని గంటలు.. అంటూ సోషల్ మీడియా ద్వారా ఫొటోషూట్‌లో పాల్గొన్న విషయాన్ని షేర్ చేశాడు పవన్ కల్యాణ్. ఇప్పటిదాకా చేసిన వాటి కంటే ఈ ఫొటోషూట్ చాలా ప్రత్యేకం. ఎందుకంటే తాజా షూట్ కోసం భారతీయ తొలి ఫొటోమెట్రిక్ 3 డీ స్కానింగ్ టెక్నాలజీ వినియోగించారు. షూట్‌కు ముందు ఓ సెల్ఫీ కూడా దిగాడు పవన్ కల్యాణ్. రౌండప్ చేసిన లైట్లు, కెమెరాల మధ్య మీసం మెలేస్తున్న హరిహరవీరమల్లు విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.  పవన్ కల్యాణ్ త్వరలోనే కొత్త షెడ్యూల్‌లో పాల్గొనబోతున్నాడు. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written